అందరి సహకారంతో కేయూ అభివృద్ధి

బాధ్యతలు స్వీకరించిన వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి

కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఈసీ మెంబర్లు, ఉద్యోగులు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 19 : కాకతీయ యూనివర్సిటీని అందరి సహకారంతో అభివృద్ధి చేద్దామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి పుష్పగుచ్ఛంతో వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డిని స్వాగతం పలికారు. అనంతరం పాలకమండలి సభ్యులు రమ, సుదర్శన్, సుకుమారి, నవీన్, పుల్లూరి సుధాకర్, పలువురు డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అసోసియేషన్స్ బాధ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీసీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, కేయూ దూరవిద్య సంచాలకుడు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరసింహారావు కూడా వీసీని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అకుట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో బాధ్యులు డాక్టర్ రమేశ్‌కుమార్, ప్రొఫెసర్ ములుగూరి శ్రీనివాస్ కూడా వీసీని కలిసి శాలువాతో సత్కరించారు.

పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణానికి రూ.28 కోట్లు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 19 : పాలిటెక్నిక్ కాలేజీ నూతన భవనానికి రూ.28 కోట్లు మంజూరైనట్లు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాలేజీ ప్రిన్సిపాల్, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మేధావులకు విద్యావేదిక అయిన హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజీకి ఆనాడు నెహ్రూ ఆధ్వర్యంలో భవనం నిర్మించారని, మళ్లీ తన హయాంలో నూతన భవనం నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామని వివరించారు.

హార్వెస్టింగ్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నారాయణ

పరకాల, అకోబర్ 19 : వరి హార్వెస్టింగ్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్డీవో నారాయణ సూచించారు. పట్టణంలోని రైతు వేదికలో వరి కోత మిషన్ యజమానులు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేమ ఎక్కువగా ఉండే పొలాలను కోయవద్దన్నారు. సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ రవీందర్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Gopagoni Sairam, S/o: Late Komuraiah, Age: 23 years, Occ: Employee, R/o: H.No. 3-75 Mallareddipalle village Hasanparthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

The Residential ACC roof house with open place property bearing GP H.No. 3-132, Assessment No. 148, to an extent of 693.00 Square yards or equivalent to an extent of 579.43 Square meters, including its ACC roof plinth area 332.80 Square feets, within the boundaries
East: Arepally to Kantathmakur Road,
West: House of Sirigiri Venkataiah,
North: House of P. Srinu,
South: CC Road,
Is situated at Kothapally village Hasanparthy mandal of Hanamakonda dist
Date: 19-10-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
20-237, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

సోమిడిలో అవినీతి నిర్మూలన సదస్సు

కాజీపేట, అక్టోబర్ 19 : కాజీపేట పట్టణం సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో (విజిలెన్స్ అవేర్నెస్) అవినీతి నిర్మూలన అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. విద్యార్థులకు యాంటీ కరప్షన్ అనే అంశంపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ మేనేజర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు అవినీతిరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఎఫ్‌సీఐ మేనేజర్ మోహన్‌కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉద్యోగులు దిండిగాల అనిల్, జగదీష్, ఐత రాజు, హరికిషన్, కార్తీక్, శంకర్, ఉమేష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★HANAMKONDA లోటస్ కాలని, యాదవనగర్ పెట్రోల్‌పంప్ దగ్గర గల నా 166Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్‌లు అమ్మబడును. Cont: 9908585485.
NTW-

WANTED PLOTS

★★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

PLOTS FOR SALE

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

WANTED TEACHERS

★Primary Female Teachers to teach(I to v) Telugu & Social And wanted Male warden good salary for fluent English, ELOHIM SCHOOL, Kommala ,wgl, 9390112329,7702026999.
NTW-326339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్‌పో ప్రారంభం
- పాల్గొన్న మేయర్ సుధారాణి, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, కమిషనర్ వాకడే

వరంగల్, అక్టోబర్ 19 : ప్రస్తుత పరిస్థితుల్లో తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆస్కీ సహకారంతో బల్దియా ఆధ్వర్యంలో శనివారం వెంకటేశ్వర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 'బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్' కార్యక్రమాన్ని మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎక్స్‌పోలో వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దవాఖానలు, అపార్ట్‌మెంట్‌లు, హాస్టల్స్, హోటల్స్ నిర్వాహకులు తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన పెంచుకోవాలన్నారు. బయో గ్యాస్, విద్యుత్, ఎరువులను తయారు చేసి ఆదాయం పొందాలన్నారు. మేయర్ మాట్లాడుతూ.. రోజూ నగరం నుంచి 230 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నాయని, ప్రజల భాగస్వామ్యంతోనే తడి, పొడి చెత్తను సమర్థవంతంగా నిర్వహణ చేసి గ్రేటర్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యర్థాల ద్వారా ఎరువును తయారు చేసే యంత్రాలపై అవగాహన కల్పించారని తెలిపారు. త్వరలో బల్దియా ఆధ్వర్యంలో సమాజానికి మేలు చేసే ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస-రాంప్రసాద్, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయాలజిస్ట్ మాధవరెడ్డి, కార్యదర్శి విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, కృష్ణారెడ్డి, ఆస్కీ ప్రతినిధులు రాజ్‌మోహన్, అవినాశ్, ప్రతిభ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

నగరంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ రాజయ్య, ఈఈలు మహేందర్, సంతోష్‌బాబు, డీఈలు రంగారావు, అజ్మీరా శ్రీకాంత్, సారంగం, శివానంద్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పాన్‌షాప్‌లో చోరీ

కాజీపేట, అక్టోబర్ 19 : నిట్ సమీపంలోని జాతీయ రహదారి పక్కనున్న పాన్‌షాప్‌లో గుర్తు తెలియని దొంగలు తాళం పగులగొట్టి డబ్బులు ఎత్తుకుపోయిన ఘటన శనివారం వెలుగు చూసింది. విష్ణుపురికి చెందిన గౌని సాంబయ్య కొంత కాలంగా పున్నమి గెస్ట్‌హౌస్ ప్రహారీకి ఆనుకుని పాన్‌షాప్ నడుపుతున్నాడు. శుక్రవారం రాత్రి షాప్‌కు తాళం వేసి ఇంటికి వచ్చాడు. శనివారం ఉదయం షాప్ దగ్గరికి వెళ్లేసరికి తాళం పగులగొట్టి అందులోని రూ.3వేల నగదుతో పాటు రూ.10 వేల విలువైన సిగరెట్ ప్యాకెట్లను ఎత్తుకుపోయినట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు షాప్ తాళం పగులగొట్టి వస్తువులను తీస్తుండగా సీసీ ఫుటేజీలో రికార్డు అయినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

'ఫాతిమా బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలి'

కాజీపేట, అక్టోబర్ 19 : కాజీపేట ఫాతిమా బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల నాయకుడు ఓరుగంటి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజీపేటలోని పార్టీ కార్యాలయంలో జంపాల రమేశ్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. సంటి రవి, ఇందిర, ఎండీ అలీ పాల్గొన్నారు.

అరెస్ట్ చూపుతున్న పోలీసులు

ఎండు గంజాయి పట్టివేత

ఆత్మకూరు, అక్టోబర్ 19 : మండలంలోని గూడెప్పాడ్ స్టేజీ వద్ద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 3కిలోల ఎండు గంజాయి లభించినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన మందనపు సుభాష్(33) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఎండు గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలో 3కిలోల ఎండు గంజాయిని రూ.3 వేలకు కొనుగోలు చేసి తన ఇంటి నుంచి వాహనంలో హనుమకొండకు వస్తుండగా గూడెప్పాడ్ స్టేజీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి, వాహనాన్ని తిప్పుకొని పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నామన్నారు. తనిఖీ చేయగా, అందులో 3 కిలోల ఎండు గంజాయి లభించిందని, దీని విలువు సుమారు రూ.75 వేలు ఉంటుందన్నారు. గంజాయి, తవేరాను స్వాధీనం చేసుకొని సుభాశ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

'గోడ కట్టించిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి'

దామెర, అక్టోబర్ 19 : మండల కేంద్రంలో దారికి అడ్డంగా ఎస్సై కొంక అశోక్ గోడ కట్టించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికుడు కదం నగేశ్ శుక్రవారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాకు ఫిర్యాదు చేశాడు. 2019లో హింగె శోభారాణి నుంచి తాను 229గజాల స్థలాన్ని తొమ్మిది ఫీట్ల దారితో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. ఎస్సై న్యాయాన్యాయాలు పరిశీలించకుండా తన భూమి పక్కనే ఉండే గైకోటి శ్రీనివాస్‌కు మద్దతుగా నిలిచి దారికి అడ్డంగా గోడ కట్టించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పలుమార్లు పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదని కన్నీళ్లపర్యంతమయ్యాడు. సీపీ స్పందించి ఎస్సైపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

గౌరవవందనం స్వీకరిస్తున్న ఏసీపీ కిశోర్‌కుమార్

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

పరకాల ఏసీపీ కిశోర్ కుమార్

దామెర, అక్టోబర్ 19 : స్టేషన్లకు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించాలని పోలీసు సిబ్బందికి పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ సూచించారు. శుక్రవారం దామెర పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సైలు రమేశ్, యాకయ్య పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అశ్రద్ధ వద్దు : సీపీ

హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

సుబేదారి, అక్టోబర్ 19 : నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్య సమస్యలపై అశ్రద్ధగా ఉండొద్దని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భీమారంలోని శుభం కల్యాణ వేదికలో శనివారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే పరీక్షలు చేసుకోవాలన్నారు. క్యాంపులో మెడికవర్, శరత్ హాస్పిటల్స్ వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి, సంజీవ్, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివని సీపీ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం రాత్రి హనుమకొండ అశోకా జంక్షన్ నుంచి పోలీసు కమిషనరేట్ వరకు ర్యాలీ తీశారు. ర్యాలీని ప్రారంభించిన సీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలి.. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరని, పేద విద్యార్థులకు కనీసం అన్నం పెట్టలేని స్థితికి తెచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా మంత్రి లేకపోవడం శోచనీయమన్నారు. గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని కోరినందుకు అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సింది పోయి వారి జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని విమర్శించారు. న్యాయం కోసం నినదించే విద్యార్థుల గొంతులను పోలీసులు నొక్కేయడం సరికాదన్నారు. అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ప్రైవేట్ కళాశాలల మెయింటనెన్స్ బకాయిలను విడుదల చేయాలన్నారు. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచైనా విద్యార్థులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇందిరమ్మ కమిటీల నియామకాల్లో పారదర్శకత పాటించాలి

హసన్‌పర్తి, అక్టోబర్ 19 : ఇందిరమ్మ కమిటీల నియామకాల్లో పారదర్శకత పాటించాలని కోరుతూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జీవో 33 ప్రకారం గ్రామ సభలు నిర్వహించి, కమిటీలు వేయాలన్నారు. 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, చంద్రమోహన్, సదానందం, నాగరాజు, శరత్, భగవాన్‌రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

హాస్టల్‌కు చేరుకున్న ఎంపీడీవో కార్యాలయం సామగ్రి

ఎట్టకేలకు కదిలిన ఎంపీడీవో కార్యాలయం

ఐనవోలు, అక్టోబర్ 19 : ఐనవోలు మండల వాసుల కలనేడో, రేపో నెరవేరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐనవోలును మండల కేంద్రం చేయగా, తాత్కాలికంగా హనుమకొండలోనే ఐనవోలు ఎంపీడీవో కార్యాలయాన్ని నిర్వహించారు. కాగా, ప్రజల ఇబ్బందుల నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం తరలింపునకు చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న హాస్టల్ భవనానికి ఎంపీడీవో కార్యాలయ సామగ్రి చేరింది. కాగా, 8 ఏళ్లుగా నగరంలోని కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఇప్పుడు ఐనవోలుకు కదలలేక కదులుతున్నారు.

ఎన్‌హెచ్ఎం పోస్టుల మెరిట్ జాబితా విడుదల

వరంగల్, అక్టోబర్ 19 : జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా వివిధ కేటగిరీల్లో 31 పోస్టుల భర్తీకి అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు డీఎంహెచ్‌వో లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ లిస్ట్‌ను డీఎంహెచ్‌వో కార్యాలయంలో, http://hanumakonda.telangana.gov.inవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మెరిట్ జాబితా 3 రోజులు అందుబాటులో ఉంటుందన్నారు.

పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పడాలి

ఐనవోలు, అక్టోబర్ 19 : పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న హెచ్ఎం మాట్లాడారు. విద్యార్థుల చదువుపై వారి తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని కోరారు.

హిందూ ఆలయాలపై దాడులు చేస్తే చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, అక్టోబర్ 19 : హిందూ ఆలయాలపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన నిందితుడి దిష్టిబొమ్మను హనుమకొండ చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం డీఆర్‌వో వైవీ గణేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మహా నగర అధ్యక్షుడు కేసిరెడ్డి జైపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, ఎడెల్లి సందీప్‌రెడ్డి, బజరంగ్‌దళ్ మహానగర్ సంయోజక్ కొల్లూరి ఆదిత్యసాయి, విశ్వ విద్యాలయ ప్రఖండ కార్యదర్శి కనుకుంట్ల వెంకటేశ్వర్లు, ధర్మాచార్య ప్రముఖ్ గూడూరు రాకేశ్, గన్ను రామానుజం, వలస అశోక్, నాగపురి వెంకటేశ్, తారక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- ఆర్ట్స్ కాలేజీలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలు
- ప్రారంభించిన కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

కబడ్డీ క్రీడలో పాల్గొన్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 19 : విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న అంతర్ కళాశాలల బాలుర క్రీడా పోటీలను శనివారం కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు జరగాలన్నారు. ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ మారుతున్న కాలంలో క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఒకప్పుడు అన్ని రకాల క్రీడలు ఆడేవారన్నారు. కాలేజీ పీడీ భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. కాగా, తొలిరోజు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్ పోటీలను నిర్వహించారు. కబడ్డీలో కేయూ ఇంజినీరింగ్ కాలేజీ, ఆర్ట్స్ కాలేజీ జట్ల మధ్య పోటీ ఉత్కంఠగా కొనసాగింది. కార్యక్రమంలో కేయూ క్రీడా విభాగం సంచాలకులు వెంకయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పుల్లా రమేశ్, ఖోఖో క్రీడాకారుడు రాజేందర్, శ్రీలత, నహీదా పర్వీన్ పాల్గొన్నారు.

అధికారులను వివరాలు అడుగుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఎంపీడీవో ఆఫీసును సందర్శించిన కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 19 : వడ్డేపల్లి సమీపంలో ఇంతకు ముందు వరకు కొనసాగిన ఐనవోలు మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ ప్రావీణ్య శనివారం సందర్శించారు. ఖాళీ అయిన ఈ భవనాన్ని పీఆర్ సీఈ కార్యాలయానికి కేటాయించేందుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఎస్ఈ శంకరయ్య, ఐనవోలు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ఎంతో మంది పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పించామన్నారు.

అంతర్జాతీయ సెమినార్‌లో వంగపల్లి వాసి

ప్రసంగిస్తున్న అంకిల్ల శంకర్

కమలాపూర్, అక్టోబర్ 19 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి అంకిల్ల శంకర్ అంతర్జాతీయ సెమినార్‌లో పేపర్ ప్రజెంటేషన్ చేసినట్లు శనివారం తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో మహారాజా గంగాసింగ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 61వ ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ చట్టం అమలులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం అనే అంశంపై ప్రజెంటేషన్ చేసినట్లు వెల్లడించారు. తనను సెమినార్‌కు ఎంపిక చేసిన పొలిటికల్ విభాగ అధిపతి సంకినేని వెంకట్, ప్రొఫెసర్ దినేష్‌కుమార్, ప్రొఫెసర్ రాంచం